


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 24-02-2026 సంపుటి: 07 సంచిక 278 పేజీలు: 8 వెల: రూ 3-00


# స్వర్ణాంధ్ర 2047 విజన్‌తో తలసరి ఆదాయం భారీగా పెంపు: సీఎం చంద్రబాబు



అమరావతి, ఫిబ్రవరి 23: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుఅసెంబ్లీలో సంక్షేమ బడ్జెట్ కేటాయింపులపై చర్చించారు. సామాజిక సమానత్వం అనే లక్ష్యం కోసం ఎన్డీయే కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని వ్యాఖ్యానించారు. రాజకీయంగా కూడా వెనకబడిన వర్గాలకు ప్రాధాన్యం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. సంక్షేమం విషయంలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ చేశామని ఉద్ఘాటించారు. ఆటో కార్మికులు, మత్స్యకారులు, చేనేతలకు కూడా మేలు చేశామని తెలిపారు.నిత్యావసర సరకులు కూడా సక్రమంగా అందించేలా సాంకేతికత సాయం తీసుకున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల కోసం ఎక్కువ కేటాయింపులు చేశామని చెప్పుకొచ్చారు. బడ్జెట్ కేటాయింపులు అమలు చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని వివరించారు. స్వర్ణాంధ్ర - 2047 విజన్‌లో భాగంగా తలసరి ఆదాయం రూ.3 లక్షల నుంచి రూ.54 లక్షలకు పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భావితరాల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. అంగన్‌వాడీ నుంచి స్కూళ్లు, కాలేజీల వరకూ మంచి విద్య, వైద్యం అందించేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. పేద వర్గాల ఆదాయం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించామని సీఎం చెప్పారు.పీ4 ద్వారా ఆర్థిక అసమానతలు తొలగించటానికి చర్యలు తీసుకుంటున్నామని చంద్రబాబు తెలిపారు. 10 లక్షల బంగారు కుటుంబాలను లక్షమంది మార్గదర్శకులు దత్తత తీసుకున్నారని వివరించారు. 'నిరంతరం పర్యవేక్షిస్తేనే ఏ కార్యక్రమమైనా ఫలితాలనిస్తుంది. అట్టడుగున ఉన్న పేదవర్గాలనూ ఆదుకునేలా పీ4 ప్రణాళికలు ఉన్నాయి. పూటగడవని పేదవారిని ఎలా పైకి తీసుకురావాలో అందరూ ఆలోచించాలి. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్దేశించారు. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే పేదరికం ఉండరాదు. 2024 ఎన్నికల్లో ఏకపక్షంగా కూటమికి 94 శాతం విజయం కట్టబెట్టారు. బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కమిషన్ వేశాం. స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే సమయానికి రిజర్వేషన్లు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం' అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.బీసీ జాబితాలోని కొన్ని వర్గాలను ఎస్సీ, ఎస్టీల్లో చేర్చాలనే డిమాండ్లను కూడా పరిశీలిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. 'ఎస్సీ వర్గీకరణ తెచ్చి.. ఆ దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానికి దక్కింది. గిరిజనుల కోసం తెచ్చిన జీఓఎంఎస్ నంబర్-3ని సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ విషయంపై ఏం చేయాలో గిరిజన సంఘాల నుంచి అభిప్రాయలు సేకరించి ముందుకెళ్తాం. మైనార్టీ వర్గాలకు కూటమి ప్రభుత్వం రక్షణ కల్పించింది' అని సీఎం చెప్పారు.

# హెరిటేజ్‌పై ఫేక్ ప్రచారం..

## జగన్ అండ్ కో పై మంత్రి లోకేశ్ ధ్వజం

అమరావతి, ఫిబ్రవరి 23 : రాష్ట్ర మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ హెరిటేజ్‌పై ఫేక్ ప్రచారం చేశారని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందపూరు డెయిరీకి హెరిటేజ్‌కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కానీ బొత్స ఇంద్రపూర్ డెయిరీకి.. హెరిటేజ్ కో కంపెనీ అని అసత్య ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. అంత సీనియర్ నేతకు కో కంపెనీ అనే పదం ఉండదనే విషయం తెలియదా? అని నిలదీశారు. ఆయన ఇప్పటికైనా ఇందపూరు డెయిరీ హెరిటేజ్ కో ప్యాకర్ మాత్రమేనని తెలుసుకోవాలని చెప్పుకొచ్చారు. హెరిటేజ్ లిస్టెడ్ కంపెనీ అని.. తమ మీద సెబీకి కూడా జగన్ అండ్ కో ఫిర్యాదు చేశారని ప్రస్తావించారు.వాటికి సంబంధించి ఏమైనా ఆధారాలు ఇచ్చారా? నిరూపించారా.? అని వైసీపీ నేతలపై మంత్రి లోకేశ్ ప్రశ్నల వర్షం కురిపించారు. కిలో నెయ్యి రూ.360లకు ఎక్కడ దొరుకుతుందో నిరుపించాలని వైసీపీ నేతలకు సవాల్ విసిరారు. కిలో రూ.360లకు దొరుకుతుంటే అది కల్తీ నెయ్యి మాత్రమే అవుతుందని చెప్పుకొచ్చారు. మామూలుగా మార్కెట్‌లో కిలో నెయ్యి రూ.1000ల పైన ఉందని తెలిపారు. జగన్‌మోహన్ రెడ్డి హయాంలోని ఐదేళ్లలో సాక్షి, భారతి సిమెంట్స్‌కు ప్రభుత్వం నుంచి రూ.1000 కోట్ల లబ్ధి పొందారని ఆరోపించారు. తాము ఇన్ని సంవత్సరాల్లో ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం నుంచి తీసుకోలేదని స్పష్టం చేశారు. క్రికెట్ మ్యాచ్‌లో ఇండియా ఫైనల్స్‌కు వెళ్తే ఆ మ్యాచ్ చూసేందుకు తప్పనిసరిగా వెళ్తానని తెలిపారు. అవసరమైతే జగన్ రెడ్డి వస్తానంటే ఆయనకు కూడా తానే టికెట్ తీసుకుంటానన్నారుశాసనమండలి సజావుగా జరగాలనుకున్న వైసీపీ సభ్యులు.. నాలుగు రోజులుగా ఎందుకు అడ్డుకుంటారని లోకేశ్ ప్రశ్నించారు. ఇప్పుడు బడ్జెట్ మీద చర్చ కావాలని శాసనమండలిలో వైసీపీ సభ్యులు అడగటం ఏమిటని నిలదీశారు. ఈ విషయం శాసనమండలి సమావేశాలను అడ్డుకున్నప్పుడు వైసీపీ సభ్యులకు తెలియదా? అని నిలదీశారు.తెలుగుదేశంలో జూనియర్లు, సీనియర్ల మధ్య పూర్తి సమన్వయం ఉందని లోకేశ్ స్పష్టం చేశారు. టీడీపీలో తనతో సహా అందరూ నేతలకు కూడా ఎన్నికల్లో మెజారిటీ రావాలని సూచించారు. అప్పుడు మాత్రమే మనం పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకోగలమని దిశానిర్దేశం చేశారు. యువగళం సమయంలో తాను అందరినీ కలిసేవాడినని.. రెండేళ్ల గ్యాప్ వచ్చిందని ప్రస్తావించారు. అందుకే మళ్లీ నేతలు, వారి కుటుంబ సభ్యులతో భేటీ అవుతున్నానని తెలిపారు. అక్కడ అసలు రాజకీయాలు చర్చించడం లేదని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు.



# ముగిసిన బీఏసీ సమావేశం..

## కీలక నిర్ణయాలివే..



అమరావతి, ఫిబ్రవరి 23 : ఏపీ శాసనమండలి బీఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ భేటీ కాసేపటి క్రితమే ముగిసింది.హోంశాఖపై మండలిలో చర్చ జరగనుంది. ఎల్లుండి (బుధవారం) శాసనమండలిలో వ్యవసాయ శాఖపై చర్చ జరగనుంది. ఈ నెల 26వ తేదీన మండలిలో టీటీడీ లడ్డూలో నెయ్యి కల్తీపై చర్చించనున్నారు. ఈ నెల 28వ తేదీన మండలికి సెలవు ప్రకటించిగా, తిరిగి 4వ తేదీన శాసనమండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ప్రతిపక్షనేత బొత్ససత్యనారాయణ కల్పించుకొని.. అధికార పక్షం బీఏసీ సమావేశంలో ఒకటి చెప్పి సభలో ఇంకొకటి చెబుతున్నారని వ్యాఖ్యానించారు.తాము సభలో, బయటా ఒకటే చెబుతున్నామని మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. శాసనమండలితో పాటూ సభ బయట కూడా నెయ్యి కల్తీపై చర్చకు రెడీగా ఉన్నామని అన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు కూడా.. సభలో కల్తీ నెయ్యిపై వంద రోజులైనా చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారన్నారు. తాము అసెంబ్లీలో, శాసనమండలిలో కూడా కల్తీ నెయ్యిపై చర్చ పెడతామని మొదటి రోజే చెప్పామని ప్రస్తావించారు. బడ్జెట్‌పై చర్చ పెట్టాలని ప్రతిపక్షనేత బొత్ససత్యనారాయణ పట్టుబట్టారు.ఇప్పటికే బడ్జెట్‌పై చర్చ పూర్తి అయిందని మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. వైసీపీ సభ్యులు ప్రజా సమస్యలను గాలికొదిలి, రాజకీయ ప్రయోజనాల అంశాన్ని ఎంచుకొన్నారని మంత్రి పయ్యావుల కేశవ్ ఫైర్ అయ్యారు. లడ్డూలో కల్తీ నెయ్యి అంశంపై నాలుగు రోజులు వైసీపీ సభ్యులు సభ సమయాన్ని వృథా చేశారని వ్యాఖ్యానించారు. కల్తీ నెయ్యిపై తాము చర్చకు సిద్ధమని పలుమార్లు చెప్పినప్పటికీ వైసీపీ సభ్యులు ఎందుకు పట్టించుకోలేదని మంత్రి పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు.

# ఏక సభ్య కమిటీపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగం వ్యవహారంలో ఏక సభ్య కమిటీ ఏర్పాటుపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిటీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ అంశంపై సోమవారం విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం ఈ మేరకు తీర్పు వెలువరించింది.శ్రీవారి లడ్డూ వ్యవహారంపై సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఇచ్చిన నివేదికపై రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దినేశ్ కుమార్ ఆధ్వర్యంలో ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్య స్వామి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ కేసులో ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రాతో సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. సిట్ నివేదికను పరిశీలించి.. పరిపాలనా లోపాలు, టెండర్ అవకతవకలు, బాధ్యులను గుర్తించడానికే ఈ కమిటీని నియమించినట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లింది ప్రభుత్వం.







# ముగిసిన బీఏసీ సమావేశం..

## కీలక నిర్ణయాలివే..





అమరావతి, ఫిబ్రవరి 23 : ఏపీ శాసనమండలి బీఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ భేటీ కాసేపటి క్రితమే ముగిసింది.హోంశాఖపై మండలిలో చర్చ జరగనుంది. ఎల్లుండి (బుధవారం) శాసనమండలిలో వ్యవసాయ శాఖపై చర్చ జరగనుంది. ఈ నెల 26వ తేదీన మండలిలో టీటీడీ లడ్డూలో నెయ్యి కల్తీపై చర్చించనున్నారు. ఈ నెల 28వ తేదీన మండలికి సెలవు ప్రకటించిగా, తిరిగి 4వ తేదీన శాసనమండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ప్రతిపక్షనేత బొత్ససత్యనారాయణ కల్పించుకొని.. అధికార పక్షం బీఏసీ సమావేశంలో ఒకటి చెప్పి సభలో ఇంకొకటి చెబుతున్నారని వ్యాఖ్యానించారు.తాము సభలో, బయటా ఒకటే చెబుతున్నామని మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. శాసనమండలితో పాటూ సభ బయట కూడా నెయ్యి కల్తీపై చర్చకు రెడీగా ఉన్నామని అన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు కూడా.. సభలో కల్తీ నెయ్యిపై వంద రోజులైనా చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారన్నారు. తాము అసెంబ్లీలో, శాసనమండలిలో కూడా కల్తీ నెయ్యిపై చర్చ పెడతామని మొదటి రోజే చెప్పామని ప్రస్తావించారు. బడ్జెట్‌పై చర్చ పెట్టాలని ప్రతిపక్షనేత బొత్ససత్యనారాయణ పట్టుబట్టారు.ఇప్పటికే బడ్జెట్‌పై చర్చ పూర్తి అయిందని మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. వైసీపీ సభ్యులు ప్రజా సమస్యలను గాలికొదిలి, రాజకీయ ప్రయోజనాల అంశాన్ని ఎంచుకొన్నారని మంత్రి పయ్యావుల కేశవ్ ఫైర్ అయ్యారు.

# సంపాదకీయం

మంగళవారం 24-02-2026

## ఎగువ సభలోనూ... కమలమే

దేశంలో 12 ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ బలం ఏటేటా పెరుగుతోంది. అయితే రాజ్యసభలో ఇప్పటికీ బీజేపీకి సొంతంగా పూర్తిస్థాయి బలం లేదు. దీంతో మిత్రపక్షాల మద్దతుతో బిల్లులు పాస్ చేయించుకుంటోంది. అయితే ఈ ఏడాది చివరి నాటికి బీజేపీ పూర్తిస్థాయి బలం సాధించే అవకాశం ఉంది. ఇదే సమయంలో మార్చి 31 నాటికి రాజ్యసభ నుంచి మూడు ప్రాంతీయ పార్టీలు ప్రాతినిధ్యం కోల్పోనున్నాయి. మరో నాలుగైదేళ్లు మళ్లీ అడుగుపెట్టే అవకాశం కూడా లేదు.మార్చి 31 వరకు 37 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి, ఇందులో మహారాష్ట్ర (7), తమిళనాడు (6), బిహార్ (5), పశ్చిమబెంగాల్ (5), ఒడిశా (4), అస్సాం (3), తెలంగాణ?ఛత్తీస్‌గఢ్?హర్యాణ (పోలు 2), హిమాచల్ ప్రదేశ్ (1) రాష్ట్రాలు కీలకం. తెలంగాణలో కాంగ్రెస్ 2, హిమాచల్‌లో 1 సీటు ఆకలింటుంది, మిగతావి ఎన్డీఏకు దక్కే అవకాశం ఉంది. ఇప్పటికే వైసీపీకి రాజ్యసభలో గట్టి ఎదురుదెబ్బ తగిలిన సంగతి తెలిసిందే. గతంలో నలుగురు ఎంపీలు పార్టీకి రాజీనామా చేయడంతో వైసీపీ బలం భారీగా తగ్గింది. ఇప్పుడు ముగ్గురు సభ్యులు పదవీ విరమణ చేయడంతో వైసీపీ రాజ్యసభ బలం నాలుగుకు పడిపోయే పరిస్థితి ఏర్పడింది. ఒకప్పుడు ఏపీ నుంచి రాజ్యసభలో ఆధిపత్యం చూపిన వైసీపీకి ఇది గణనీయమైన మార్పుగా రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.ఇదే సమయంలో టీడీపీ?జనసేన ?బీజేపీ కూటమి కు పరిస్థితులు అనుకూలంగా మారుతున్నాయి. ఖాళీ కానున్న నాలుగు రాజ్యసభ సీట్లు కూటమికే దక్కే అవకాశాలు దాదాపు ఖరారైనట్లు సమాచారం. అసెంబ్లీలో ఉన్న సంఖ్యాబలం కారణంగా ఈ సీట్లపై కూటమికి పూర్తి ఆధిక్యం ఉంది. దీంతో ఏపీ నుంచి రాజ్యసభలో కూటమి బలం ఏడు వరకు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.రాజ్యసభకు కూటమి తరఫున టికెట్లు ఎవరికి దక్కుతాయన్న అంశంపై ఇప్పటికే లోపల పోటీ మొదలైనట్లు తెలుస్తోంది. టీడీపీ , జనసేన , బీజేపీల నుంచి ఆశావహులు ఎక్కువగా ఉండటంతో అభ్యర్థుల ఎంపికపై ఉత్కంఠ నెలకొంది. అయితే ఎవరు పోటీ చేసినా ఎంపీలు మాత్రం కూటమి నుంచే వెళ్లడం ఖాయమని రాజకీయ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.జాతీయ స్థాయిలో కూడా పలువురు సీనియర్ నేతలు ఈ ఏడాది రిటైర్ అవుతున్నప్పటికీ, ఏపీ రాజకీయాలపై వాటి ప్రభావం పరిమితంగానే ఉంటుందని అంటున్నారు. అయితే బీజేపీ ఎన్డీయే ) అధికారంలో ఉన్న రాష్ట్రాలు ఎక్కువగా ఉండటంతో రాజ్యసభలో వారి బలం పెరిగే అవకాశం ఉంది. దాని ప్రభావం పరోక్షంగా ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపైనా కనిపించే సూచనలు ఉన్నాయి.మొత్తంగా చూస్తే, ఈ ఏడాది రాజ్యసభ ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ రాజకీయ దిశను కొత్త మలుపు తిప్పే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వైసీపీకి బలం తగ్గడం, కూటమికి ఆధిక్యం పెరగడం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణలకు దారి తీస్తుందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఆర్‌జేడీ, యుబీటీ, ఎన్‌సీపీ పూర్తిగా రాజ్యసభలో లేకుండా పోతాయి. ఆర్‌జేడీ బిహార్ సీటు, యుబీటీ ప్రియాంక చతుర్వేది, ఎన్‌సీపీ అజిత్ పవార్‌వర్గ సీటు కోల్పోతాయి. ఉపేంద్రగోస్వామి పదవీ ముగింపు తర్వాత బీజేపీతో సంబంధాలు పునరుద్ధరించుకుంటున్నారు,మహారాష్ట్రలో, అధికార మహాయుతి కూటమిలో సీట్ల భాగస్వామ్యం కీలకం అవుతుంది, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన మరియు సునేత్రా పవార్ నేతృత్వంలోని వర్గం మధ్య చర్చలు ఫలితాలను నిర్ణయిస్తాయని భావిస్తున్నారు. బీహార్‌లో, లోక్ జనశక్తి పార్టీ నాయకుడు చిరాగ్ పాశ్వాన్ పెరుగుతున్న ప్రభావం కూడా తుది అంకగణితంలో ఒక అంశంగా మారే అవకాశం ఉంది.ప్రతిపక్షాలకు మహారాష్ట్ర ఒక సవాలుగా ఉంటుంది, శరద్ పవార్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీలోని ఆయన వర్గం నుండి ఫౌజియా ఖాన్, శివసేన నుండి ప్రియాంక చతుర్వేది, కాంగ్రెస్ నుండి రజనీ పాటిల్ వంటి ప్రముఖ నాయకులు తమను ఎన్నుకుంటారని ఆశిస్తున్నారు. ఒకే ఒక అభ్యర్థికి మాత్రమే గెలిచే అవకాశం ఉంది మరియు ఖచ్చితమైన సీటు కోసం పోటీ తీవ్రంగా ఉంటుంది.ఈసారి రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయనని శరద్ పవార్ గతంలో చెప్పినప్పటికీ, ఇప్పుడు ఆయన పోటీ చేయాలని ఆలోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.ఇండియా అలయన్స్ కు రెండో నిరాశ బీహార్ నుంచి ఎదురయ్యే అవకాశం ఉంది, అక్కడ కూడా ఒకే అభ్యర్థి గెలవగలరు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్షాల దారుణమైన ప్రదర్శన తర్వాత, వారు మరో రెండు స్థానాలను కోల్పోయే అవకాశం ఉంది.మూడు సీట్లు ఖాళీగా ఉన్న అస్సాం మరియు నాలుగు సీట్లకు ఎన్నికలు జరిగే ఒడిశాతో సహా అనేక ఇతర రాష్ట్రాలలో కూడా బిజెపి స్పష్టమైన ఆధిక్యాన్ని కలిగి ఉంది.హర్యానా ఛత్తీస్‌గఢ్‌లలో కూడా ఆ పార్టీ అనుకూలమైన స్థితిలో ఉంది, అక్కడ రెండు స్థానాలు చొప్పున గెలుచుకోనున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో, బిజెపి కనీసం ఒక స్థానాన్ని గెలుచుకుంటుందని భావిస్తున్నారు, అయితే తమిళనాడులో ప్రస్తుత బ్యాలెన్స్ మారదు.భారత కూటమికి తమిళనాడు మరియు పశ్చిమ బెంగాల్ నుండి మాత్రమే ఉపశమనం లభిస్తుంది. తమిళనాడులో, వారు గరిష్ట సంఖ్యలో సీట్లు పొందుతారని భావిస్తున్నారు.తమిళనాడులోని ఆరు సీట్లలో నాలుగు డీఎంకేకు, పశ్చిమ బెంగాల్‌లోని ఐదు సీట్లలో నాలుగు తృణమూల్ కాంగ్రెస్‌కు వెళ్తాయి. తెలంగాణలోని రెండు స్థానాలను, ఛత్తీస్‌గఢ్ మరియు హర్యానాలలో ఒక్కొక్క స్థానాన్ని, హిమాచల్ ప్రదేశ్ నుండి ఒకే ఒక స్థానాన్ని కాంగ్రెస్ నిలుపుకుంటుంది.245 మంది సభ్యులున్న ఎగువ సభలో ప్రతిపక్షానికి 79 మంది ఎంపీలు ఉన్నారు

# 'రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలి'

యూరియా ఆన్‌లైన్ యాప్‌ను ఎత్తివేయాలి

రైతులకు శ్రేయస్సు కోసం న్యాయ పోరాటం

రైతు బంధు సమితి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 23 : ఆన్‌లైన్ యాప్‌లో యూరియా నమోదు ప్రక్రియను ఎత్తివేయాలని, రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని లేనిపక్షంలో రైతుల శ్రేయస్సు కోసం, ఒక రైతుగా న్యాయ పోరాటం చేస్తానని మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, రైతు బంధు సమితి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం స్థానికంగా ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. వ్యవసాయానికి యాసంగి సీజన్‌లో ప్రతి ఎకరాకు మూడు బస్తాల యూరియా తప్పనిసరి అన్నారు. తనకు 18.18 ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, యూరియా కోసం ఆన్ లైన్ లోయాప్ ద్వారా దరఖాస్తు చేయగా కేవలం 12 యూరియా బస్తాలే సరఫరా చేశారని, మిగిలిన యూరియా బస్తాలు నేటికీ అందలేదన్నారు. 15 రోజుల తదుపరి మరోసారి దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ అధికారులు సలహా ఇచ్చారని, తద్వారా తీవ్రమైన పంట నష్టం జరగడంతో పాటు పంట దిగుబడి తగ్గుతుందన్నారు.యూరియా



నమోదు యాప్ దరఖాస్తు చేసే సమయంలో సెకండ్స్ లలో యాప్ తొలగిపోతుందన్నారు. సుమారు 90 శాతం మంది రైతులు స్మార్ట్ ఫోన్లు లేనివారు ఉన్నారని, అక్షరాస్యత లేని, సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలియదని ఆయన అన్నారు. యాప్ ద్వారా యూరియా కొనుగోలు కంటే ట్రాన్స్ పోర్ట్ చార్జీల ధర ఎక్కువైతుందన్నారు. చిన్న రైతులకు, ఎన్నారై రైతుల భూములను కౌలు చేసే రైతులకు యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. యూరియా బుక్ చేసుకుంటే ఓటిపి ఎన్నారైలకు వెళుతుందని, ఆలోపే యూరియా స్టాక్ లేదని, యాప్ తొలగిపోతుందన్నారు. తరచుగా ఆన్ లైన్ లో సర్వర్ వైఫల్యాలు సాంకేతిక లోపాలు సంభవిస్తున్నాయన్నారు. ఒకేసారి పెద్ద సంఖ్యలో రైతులు యూరియా బుకింగ్ కోసం ప్రయత్నించిన సమయంలో ఆన్ లైన్ బిజీగా ఉండి నమోదు చేసుకోలేని పరిస్థితి ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు.యూరియా యాప్ నుండి అసైన్డ్ భూములకు పూర్తి మినహాయింపు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాప్ లో అసైన్డ్ ల్యాండ్ ఆప్షన్ లేకపోవడం వల్ల అసైన్డ్ భూములు సాగు చేసుకునే రైతులు యూరియాకు దరఖాస్తు చేసుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. పంటలు పొట్ట దశ కంటే ముందే యూరియా అవసరం చాలా ఉందని, చాలామంది రైతులకు పొట్ట దశలో ఉన్న పంటలకు ఒక యూరియా బస్తా కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు కావలసినంత యూరియా వెంటనే అందించాలని, లేకుంటే పంటల దిగుబడి తగ్గుతుందని, రైతులకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు. వ్యవసాయ ప్రభుత్వ యంత్రాంగం చొరవ తీసుకొని వెంటనే యూరియా యాప్ ను ఎత్తివేయాలని, రైతులకు సరిపడా యూరియాను అందించాలని కోరుతూ వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి, వ్యవసాయ శాఖ కమిషనర్ డైరెక్టర్, నల్లగొండ జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ నల్లగొండ జిల్లా అధికారికి ఈ విషయలపై వినతి పత్రాలను అందజేశామని తెలిపారు. రైతులకు న్యాయం చేసేందుకు, రైతుల పక్షాన న్యాయ పోరాటం చేసేందుకు వెనకాడనని చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఆయన వెంట రైతు ప్రతినిధులు హాతిరాం నాయక్, మాజీ సర్పంచ్ రవీందర్ ఉన్నారు.

# మోస్ట్ వాంటెడ్ డ్రగ్ మాఫియా డాన్ ఎల్ మెంచో హతం

మెక్సికో లో మోస్ట్ వాంటెడ్ డ్రగ్ మాఫియా డాన్ నెమెసియో రూబెన్ ఒసెగుయెరా అలియాస్ 'ఎల్ మెంచో హతమయ్యాడు. ఆదివారం జరిగిన ఆపరేషన్‌లో మెంచోను మట్టుబెట్టినట్లు మెక్సికో ఆర్మీ వెల్లడించింది. అయితే ఈ ఘటన మెక్సికో వ్యాప్తంగా హింసాత్మక ఘటనలకు తెరలేపింది. ఎల్ మెంచో అనుచరులు దేశంలోని పలు రాష్ట్రాల్లో హింసకు పాల్పడ్డారు. వాహనాలను, దుకాణ సముదాయాలను తగులబెట్టారు.కాగా, 59 ఏళ్ల ఎల్ మెంచోను పట్టుకోవడం కోసం మెక్సికో సైన్యం ఆదివారం స్పెషల్ ఆపరేషన్ చేపట్టింది. అమెరికా నిఘావర్గాల సమాచారం మేరకు జాలిస్కో రాష్ట్రంలోని తపాల్ప పట్టణంలో అతడు దాగి ఉన్న ప్రాంతాన్ని చుట్టుముట్టింది. ఈ క్రమంలో మెంచో అనుచరులు సైనికులపై కాల్పులకు పాల్పడ్డారు. దాంతో సైన్యం ఎదురుదాడి చేసింది. ఈ భీకర ఆపరేషన్‌లో మెంచో తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని సైనికులు ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. ఈ విషయాన్ని మెక్సికో సైన్యం వెల్లడించింది.మెక్సికో సైన్యం చేపట్టిన ఆపరేషన్‌లో ఎల్ మెంచోతోపాటు అతడి ముఠాకు చెందిన మరో ఆరుగురు కూడా మరణించినట్లు అధికారులు తెలిపారు. అయితే మెంచోను అంతం చేయడానికి ప్రతీకారంగా అతడి అనుచరులు మెక్సికోలోని పలు రాష్ట్రాల్లో హింసాత్మక ఘటనలకు పాల్పడ్డారు. పలు ప్రాంతాల్లో వాహనాలను



తగలబెట్టారు. రహదారులను దిగ్బంధించారు. సూపర్ మార్కెట్లు, బ్యాంకులకు నిప్పంటించారు. ఆందోళనలను అణిచివేసేందుకు సైన్యం బలగాలను భారీగా మోహరించింది. దాంతో మెక్సికోలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.కాగా, ఎల్ మెంచో 2009లో జాలిస్కో న్యూ జనరేషన్ కార్టెల్ (అఏఔఉ) అనే మాదకద్రవ్యాల ముఠాను స్థాపించాడు. దానిద్వారా దశాబ్ద కాలంలో మెక్సికోలోనే అత్యంత శక్తిమంతమైన నేర సిండికేట్‌గా మారాడు. అమెరికాకు ప్రధాన డ్రగ్స్ అక్రమ రవాణాదారుగా ఎదిగాడు. జాలిస్కో కార్టెల్‌ను అగ్రరాజ్యం ఉగ్ర సంస్థగా పరిగణించింది. మెంచో తలపై 15 మిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ.136 కోట్లు) రివార్డు ప్రకటించింది. ఇదిలావుంటే ఎల్ మెంచోను అంతమొందించడంపై వైట్‌హౌస్ ప్రెస్ సెక్రెటరీ స్పందించారుఎల్ మెంచోను పట్టుకోవడం కోసం మెక్సికో ప్రభుత్వానికి అమెరికా ఇంటెలిజెన్స్ సహకారం అందించిందని తెలిపారు. మెంచో తమ దేశానికి ఫెంటనిల్‌ను అక్రమంగా తరలిస్తున్నాడని, అలాంటి నార్కో టెర్రరిస్టులను అగ్రరాజ్యం ఎన్నటికీ సహించబోదని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రెటరీ తన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కాగా మెక్సికోలో అల్లర్ల నేపథ్యంలో అక్కడి భారత పౌరులకు మన ప్రభుత్వం అడ్వైజరీ జారీచేసింది. ప్రస్తుత హింసాత్మక పరిస్థితుల దృష్ట్యా మెక్సికోలోని భారత పౌరులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని, సాయం కోసం ఎంబసీని సంప్రదించాలని సూచించింది.

## పుతిన్ మూడో ప్రపంచ యుద్ధాన్ని మొదలుపెట్టారు: జెలెన్‌స్కీ

కీవ్: రష్యా, ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధం నాలుగేళ్లకు చేరుకున్నది. 2022 ఫిబ్రవరి 24వ తేదీన ఉక్రెయిన్‌పై రష్యా పూర్తి స్థాయి యుద్ధాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. అయితే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఎప్పుడో మూడో ప్రపంచ యుద్ధాన్ని మొదలుపెట్టారని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అన్నారు. ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రష్యాపై కాలుదువ్వడాన్ని సమర్ధించుకున్న జెలెన్‌స్కీ.. తామేమీ యుద్ధం నుంచి విరమించడం లేదన్నారు. ఈ యుద్ధంలో తాము విజేతలుగా నిలుస్తామని జెలెన్‌స్కీ అన్నారు. కాల్పుల విరమణ పాటించాలని పుతిన్ చేసిన డిమాండ్‌ను ఆయన కొట్టిపారేశారు. వేల మంది సైనికులు మృతిచెందిన తర్వాత తమ వ్యూహాత్మక స్థానాలను రష్యా వదులుకున్నట్లు జెలెన్‌స్కీ చెప్పారు. పుతిన్ ఎప్పుడో మూడవ ప్రపంచ యుద్ధాన్ని ప్రారంభించారని, దీన్ని అడ్డుకోవాలంటే రష్యాపై తీవ్రమైన సైనిక, ఆర్థిక వత్తిడి తీసుకురావాల్సి ఉంటుందన్నారు.



## టీఎంసీ అగ్రనేత ముకుల్‌రాయ్ కన్నుమూత



కోల్‌కతా: కేంద్ర రైల్వే శాఖ మాజీ మంత్రి, తృణమూల్ కాంగ్రెస్ వ్యవస్థాపక సభ్యుడు ముకుల్ రాయ్ కన్నుమూశారు. కోల్‌కతా ఆసుపత్రులో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున ఆయన తుదిశ్వాస విడిచారు. ముకుల్ రాయ్ వయస్సు 71 సంవత్సరాలు. అనారోగ్య కారణాలతో గత రెండేళ్లుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోమాలో ఉన్న తన తండ్రి గుండెపోటుతో కన్నుమూసినట్టు ముకుల్ రాయ్ కుమారుడు సుభాన్షు రాయ్ తెలిపారు.టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీకి అత్యంత నమ్మకస్థుడుగా, టీఎంసీలో రెండో శక్తివంతమైన నేతగా ముకుల్ రాయ్ పేరు పొందారు. బెంగాల్‌లో టీఎంసీని విస్తరించడంలో కీలక పాత్ర పోషించారు. బెంగాల్ రాజకీయ చాణక్యుడిగా ఆయనను పిలిచేవారు. ముకుల్‌రాయ్ మృతివార్త తెలియగానే ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సహా పలు పార్టీల నేతలు తీవ్ర సంతాపం తెలియజేశారు. ముకుల్‌రాయ్ రాజకీయంగా తన చిరకాల సన్నిహితుడని, రాజకీయ పోరాటాలను ఎదుర్కొన్న ధీశాలి అని మమతాబెనర్జీ అభివర్ణించారు. టీఎంసీ ఆవిర్భావం నుంచి తన జీవితాన్ని పార్టీకే అంకితం చేశారని, కేంద్ర మంత్రిగానూ సేవలందించారని గుర్తు చేసుకున్నారు. బెంగాల్ రాజకీయాల్లో ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. పార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన ముకుల్ రాయ్ మృతితో బెంగాల్ రాజకీయ చరిత్రలో ఒక శకం ముగిసిందని టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ అన్నారు. ముకుల్ రాయ్ కుటుంబసభ్యులకు సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. ముకుల్ రాయ్ మృతి తనను విషాదంలో ముంచిందని బీజేపీ నేత సువేందు అధికారి సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. ముకుల్‌రాయ్ ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నట్టు పేర్కొన్నారు.కేంద్ర మాజీ మంత్రి ముకుల్ రాయ్ మృతికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం తెలిపారు. రాజకీయ అనుభవం, సమాజసేవ పరంగా ఆయన గుర్తుండిపోతారని అన్నారు. ముకుల్ రాయ్ కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతికలగాలని కోరుకున్నారు.ముకుల్ రాయ్ యువజన కాంగ్రెస్ నేతగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. 2011 అసెంబ్లీ ఎన్నికల్లో మూడు దశాబ్దాల లెఫ్ట్ ఫ్రెంట్ పాలనకు చరమగీతం పాడి, టీఎంసీని అధికారంలోకి తీసుకురావడంలో కీలక భూమిక వహించారు. 2009-2014 మధ్య కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వంలో రైల్వే శాఖ మంత్రిగా పనిచేశారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారంటూ ఆరేళ్ల పాటు టీఎంసీ సస్పెండ్ చేయడంతో 2017 అక్టోబర్‌లో ఆయన తన రాజ్యసభ సభ్యత్వానికి, టీఎంసీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసారు. అదే ఏడాది బీజేపీలో చేరి జాతీయ ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. 2021లో జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ టిక్కెట్‌పై గెలిచారు. అయితే ఆ తర్వాత టీఎంసీ గూటికి తిరిగొచ్చారు.


## కేరళలో అగ్ని ప్రమాదం.. మూడు స్కూల్ బస్సులు దగ్ధం



కేరళ రాజధాని తిరువనంతపురంలో సోమవారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. పల్లిప్పురం సమీపంలోని ఓ పాఠశాల మైదానంలో పార్కింగ్‌లో ఉంచిన మూడు స్కూల్ బస్సులు మంటల్లో చిక్కుకుని దగ్ధమయ్యాయి. మరో బస్సు పాక్షికంగా దెబ్బతింది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలు ఆర్పివేశారు. ప్రమాద సమయంలో బస్సుల్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది.మూడు బస్సులు పూర్తిగా కాలిపోవడంతో యజమానులకు భారీ నష్టం సంభవించినట్లు తెలుస్తోంది. ఇంజిన్ వైరింగ్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయా? లేదా ఎవరైనా కావాలని నిప్పుపెట్టారా? అనే కోణంలో దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు తెలిపారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా పూర్తి స్థాయి విచారణ చేపడతామన్నారు.

## తేజస్ యుద్ధ విమానాలను తాత్కాలికంగా పక్కనపెట్టిన వాయుసేన

న్యూ ఢిల్లీ, మరో తేజస్ యుద్ధ విమానం ప్రమాదానికి గురైనట్టు తెలుస్తోంది. సాంకేతిక సమస్య కారణంగా ఈ నెల మొదటి వారంలో ప్రమాదం జరిగినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. దీంతో పరిస్థితిని పూర్తిస్థాయిలో సమీక్షించేందుకు భారతీయ వాయుసేన తేజస్ జెట్స్‌ను తాత్కాలికంగా పక్కనపెట్టినట్టు సమాచారం. తనిఖీల కోసం మొత్తం 30 సింగిల్ సీట్ జెట్స్ కార్యకలాపాలను నిలిపివేసినట్టు తెలుస్తోందిజాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఈ నెల మొదటి వారంలో ఒక కీలక వాయుసేన స్థావరంలో శిక్షణ కార్యక్రమంలో పాలుపంచుకుంటున్న సమయంలో తేజస్ జెట్‌కు ప్రమాదం జరిగిందని సమాచారం. అయితే, ఈ



ప్రమాదం నుంచి పైలట్ సురక్షితంగా బయటపడినట్టు తెలుస్తోంది. సాంకేతిక లోపమే ప్రమాదానికి కారణమని సంబంధిత వర్గాలు ప్రాథమిక అంచనాకు వచ్చాయి. పూర్తిస్థాయి తనిఖీల కోసం తేజస్ జెట్స్‌ను నిలిపివేసినట్టు తెలిసింది.తేజస్ యుద్ధ విమానాలను వాయుసేనలో ప్రవేశపెట్టిన తరువాత జరిగిన మూడో ప్రమాదం ఇదని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. 2024లో జైసల్మేర్‌లో యుద్ధ విన్యాసాల సందర్భంగా మొదటి తేజస్ జెట్ క్రాష్ అయ్యింది. పైలట్ సురక్షితంగా బయటపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇక గతేడాది నవంబర్‌లో జరిగిన దుబాయ్ ఎయిర్‌షోలో మరో యుద్ధ విమానం కూలిపోగా పైలట్ కూడా మరణించారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతున్న తరుణంలోనే మరో తేజస్ యుద్ధ విమానం ప్రమాదానికి గురైంది.

# వైసీపీకి తలనొప్పిగా స్లోగన్

విజయవాడ, ఫిబ్రవరి 23,సిగరెట్ తాగడం ఆరోగ్యానికి హానికరం ఇది సిగరెట్ ప్యాకెట్ పైనే ఉంటుంది. చాలామందిని ఆలోచింపజేస్తుంది కూడా. అయితే సిగరెట్ కు ఎడిక్ట్ అయినవారు మానుకో లేరు కానీ.. ఈ స్లోగన్ చదివిన వారు మాత్రం కాస్త దూరంగానే ఉంటారు. అయితే రాజకీయంగాను ఇప్పుడు అదే స్లోగన్ వినిపిస్తోంది. సాధారణంగా పొలిటికల్ స్లొగన్స్ బలంగా వెళ్తాయి ప్రజల్లోకి. అప్పట్లో జగన్మోహన్ రెడ్డి విషయంలో.. రావాలి జగన్.. కావాలి జగన్ అనే స్లోగన్ బలంగా వెళ్ళింది ప్రజల్లోకి. 2019లో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చేందుకు దోహద పడింది. సైకో పోవాలి.. సైకిల్ రావాలి అనే నినాదం తో ముందుకు వెళ్ళింది తెలుగుదేశం పార్టీ 2024 ఎన్నికల్లో. ఘనవిజయం సొంతం చేసుకుంది. పొలిటికల్ స్లొగన్స్ తో పాటు రాజకీయ పార్టీల పాటలు ఇప్పుడు చాలా ప్రభావితం చేస్తున్నాయన్నమాట .మరోవైపు తాజాగా ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఒక పొలిటికల్ స్లోగన్ ను బయటకు తీశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విషయంలో ఆరోగ్యానికి హానికరం అనే ట్యాగ్ ను జత చేశారు. ఈ రాష్ట్రానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హానికరం అన్న మాట అనేసారు. అది ఇప్పుడు టిడిపి కూటమి శ్రేణుల్లోకి బలంగా వెళ్ళింది. తటస్థులతో పాటు వైసిపి వ్యతిరేకులకు ఎంతగానో ఆకర్షిస్తోంది ఈ నినాదం. వైసిపి హయాంలో.. టిడిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నారా లోకేష్ జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి సైకో అని వ్యాఖ్యానించారు. వైసీపీ నుంచి అనుకున్న స్థాయిలో దీనిపై రియాక్షన్ రాలేదు. క్రమేపి ఈ సైకో అనే పదం కూటమి పార్టీల వాడుక అస్త్రంగా మారిపోయింది. సామాన్యులు సైతం సైకో నినాదంతో వైసిపి చర్యలను తప్పుపట్టేవారుజగన్ పాలనలో రాష్ట్రం 20 ఏళ్ల పాటు వెనక్కి వెళ్ళిపోయింది అనే మాట కూడా ప్రజల్లోకి బలంగా వెళ్ళింది. సంక్షేమం పేరుతో అభివృద్ధిని మరుగున పడేసారన్న విమర్శ ఉంది. అప్పట్లో బీజేపీ నేత పురందేశ్వరి జగన్ చేసిన అప్పులను ప్రస్తావించారు. పెద్ద ఎత్తున విమర్శలు చేయడంతో.. అప్పుల ప్రభుత్వం అన్న నినాదం ప్రజల్లోకి బలంగా వెళ్ళిపోయింది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎక్కువగా డ్యామేజ్ చేసేది ఈ స్లొగన్స్. తాజాగా పయ్యావుల కేశవ్ చేసిన.. రాష్ట్రానికి వైసీపీ హానికరం అనే నినాదం కూడా.. ఓ రేంజ్ లో ప్రభావం చూపడం ఖాయం అన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# రాజకీయాలకు అతీతంగా లోకేశ

విజయవాడ, ఫిబ్రవరి 22, ప్రస్తుత రాజకీయాల్లో పార్టీల మధ్య వైరం, విమర్శలు సర్వసాధారణం. కానీ, ప్రజాప్రతినిధి అంటే కేవలం తన పార్టీ వారికి మాత్రమే కాదని, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలిచేవాడే నిజమైన నాయకుడని మంత్రి నారా లోకేష్ మరోసారి నిరూపించారు. రాజకీయ రంగులు చూడకుండా, మానవత్వమే పరమావధిగా ఆయన స్పందించిన తీరు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వీరాభిమాని, సోషల్ మీడియాలో ఆ పార్టీ తరపున చురుగ్గా ఉండే భాస్కర్ అనే యువకుడి తండ్రి ఇటీవల ఒక రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న తన తండ్రిని కాపాడుకోవడానికి భాస్కర్ తన వద్ద ఉన్న శక్తినంతా ధారపోశాడు. అయితే, వైద్య ఖర్చులు భారమవ్వడంతో ఆందోళన చెందిన అతను, నిస్సహాయ స్థితిలో తన పార్టీ అధినేత వైఎస్ జగన్‌తో పాటు మంత్రి నారా లోకేష్‌ను కూడా ట్యాగ్ చేస్తూ ఎక్స్ వేదికగా సాయం కోరాడు.భాస్కర్ ట్వీట్ చూసిన వెంటనే మంత్రి లోకేష్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా స్పందించారు. అతను తనను గతంలో ఎంతగా విమర్శించాడు లేదా ఏ పార్టీకి చెందినవాడు అనే విషయాలను పక్కన పెట్టి, ఒక సాటి మనిషి ప్రాణం కాపాడటమే ముఖ్యం అని భావించారు. "మీ నాన్నగారికి జరిగిన ప్రమాదం గురించి విని బాధపడ్డాను భాస్కర్. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. మా టీమ్ మిమ్మల్ని సంప్రదించి అవసరమైన సహాయం అందిస్తుంది" అంటూ భరోసా ఇచ్చారు.చెప్పినట్లుగానే లోకేష్ తన వ్యక్తిగత బృందాన్ని రంగంలోకి దింపారు. వెంటనే బాధితుడి కుటుంబాన్ని సంప్రదించి, మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు. ఒక వైఎస్సార్‌సీపీ కార్యకర్తకు, టీడీపీ ప్రధాన కార్యదర్శి, మంత్రి స్థాయి వ్యక్తి స్వయంగా ఫోన్ చేయించి సాయం చేయడం రాజకీయ వర్గాల్లో ఆశ్చర్యాన్ని కలిగించింది.ఈ ఘటన నారా లోకేష్‌లోని పరిణతి చెందిన నాయకత్వ లక్షణాలను తెలియజేస్తోంది. ఎన్నికల సమయంలో విమర్శలు ఉండవచ్చు, కానీ కష్టం వచ్చినప్పుడు మాత్రం అందరూ ఒక్కటే అనే సంకేతాన్ని ఆయన ఇచ్చారు. ప్రభుత్వం అనేది అందరిది అని, ఆపదలో ఉన్న ప్రజలకు అండగా ఉండటమే తమ ప్రాధాన్యత అని ఆయన నిరూపించారు. సోషల్ మీడియాలో దూషణలు చేసుకునే కార్యకర్తలకు, నాయకులు ఒకరికొకరు ఎలా గౌరవించుకుంటారో, ఎలా సాయం చేసుకుంటారో ఈ ఘటన ఒక కనువిప్పులా నిలిచింది.లోకేష్ చేసిన సహాయానికి భాస్కర్ చలించిపోయాడు. "థ్యాంక్యూ నారా లోకేష్ అన్నగారు.. పార్టీ చూడకుండా మా నాన్న గారి పరిస్థితిని చూసి ఒక అన్నలా సహాయం చేయడానికి ముందుకు వచ్చినందుకు కృతజ్ఞతలు" అంటూ తిరిగి ట్వీట్ చేశాడు. ఆపద సమయంలో పార్టీ జెండాలు కాదు, మనిషికి మనిషి తోడవ్వడమే ముఖ్యమని అతను కూడా గ్రహించాడు.నారా లోకేష్ చేసిన ఈ చిన్న సాయం ఒక కుటుంబానికి కొండంత అండగా నిలిచింది. పదవులు వస్తుంటాయి, పోతుంటాయి కానీ ఇలాంటి మానవీయ విలువలే నాయకుడిని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలబెడతాయి. రాజకీయాల కంటే మానవత్వం గొప్పదని చాటిచెప్పిన లోకేష్ స్పందన నిజంగా అభినందనీయం. ఈ తరహా రాజకీయ సంస్కృతి రాష్ట్రంలో ఆరోగ్యకరమైన వాతావరణానికి నాంది పలుకుతుందని ఆశించవచ్చు=



# అనంతబాబు అడ్డంగా ఇరుక్కున్నట్టేనా



రాజమండ్రి, ఫిబ్రవరి 22, ఏపీ పాలిటిక్స్‌లో సంచలనం సృష్టించిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో ట్విస్టులే ట్విస్టులు చోటు చేసుకుంటున్నాయి. నాలుగేళ్లుగా ఎన్నో మలుపులు తిరుగుతూ వస్తున్న మర్డర్ కేసుపై..లేటెస్ట్‌గా సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. అప్పట్లో ఈ కేసు విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దర్యాప్తు సంస్థలు, నిందితుడు ఒక్కటైనట్లుగా బిహేవ్ చేశారని మండిపడింది. దర్యాప్తులో పోలీసుల తీరును తప్పుబట్టిందినిందితుడితో పోలీసులు ఇప్పటికీ చెట్టాపట్టాలు వేసుకుని తిరుగుతున్నట్లు కనిపిస్తోందని..ఇంత దారుణంగా వ్యవస్థలు నిర్వీర్యం అవుతుంటే డీజీపీ, ఎస్పీలు ఏం చేస్తున్నారని ప్రశ్నించింది కోర్టు. అనంతబాబుకు బెయిల్ వచ్చేలా ఉద్దేశపూర్వకంగానే ఛార్జిషీట్ దాఖలు వేయడంలో ఆలస్యం చేశారని, నిందితుడితో పోలీసులు కుమ్మక్కైనట్లు స్పష్టం అవుతుందని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. నవంబర్ 18లోపు ట్రయల్ కోర్టు విచారణను పూర్తి చేసి, కేసు విచారణ కోసం మార్చి 31 లోగా హైకోర్టు ఒక సీనియర్ జ్యుడిషియల్ ఆఫీసర్‌ను ప్రత్యేకంగా నియమించాలని కూడా ఆదేశించింది కోర్టు. 2022 మే 19న ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య జరిగింది.ఈ కేసులో ఆరోపణలు ఫేస్ చేస్తున్న అనంతబాబు బెయిల్ మీదున్నారు. ఇప్పుడాయన అజ్ఞాతంలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. హత్యలో అనంతబాబు భార్య ప్రమేయం ఉందని ఆరోపించిన సిట్..చార్జిషీట్‌లో ఆమెను ఏ-2గా పేర్కొంది. ప్రస్తుతం అనంతబాబు సతీమణి లక్ష్మీదుర్గ కూడా పరారీలో ఉన్నట్లు చెబుతున్నారు. అయితే నిందితుడు 2022 నుంచి మధ్యంతర బెయిల్ మీదున్నా..ఇప్పటికీ దర్యాప్తు పూర్తి కాకపోవడం ఏంటంటూ సుప్రీంకోర్టు మండిపడింది.ఇది పోలీసుల నిర్లక్ష్యం కాకపోతే మరేమిటని కూడా ప్రశ్నించింది. సాక్షులను బెదిరించడానికి ప్రయత్నించినా, ఆధారాలను మాయం చేయాలని చూసినా బెయిల్ రద్దు చేస్తామని హెచ్చరించింది కోర్టు. అయితే లేటెస్ట్‌గా సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలతో నాడు ఈ కేసు దర్యాప్తులో కీలకంగా పనిచేసిన పోలీసుల చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఈ ఘటన జరిగినప్పుడు కాకినాడ జిల్లా ఎస్పీగా ఉన్న రవీంద్రనాథ్‌రెడ్డితో పాటు..అప్పటి అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్, డీఎస్పీలు భీమారావు, మురళీ, సీఐ మురళీకృష్ణరెడ్డిపై వేటు తప్పదని పోలీస్ శాఖలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి.కీలక పోలీస్ ఆఫీసర్లు.. డ్రైవర్ సుబ్రహ్మణ్యం మర్డర్‌ను.. అనుమానాస్పద హత్యగా నమోదు చేయడానికి ప్రయత్నించారన్న ఆరోపణలు ఉన్నాయి. బాధితులు, దళిత సంఘాల ఆందోళనలతో కేసును హత్య కేసుగా మార్చారు. కానీ, అనంతబాబును అరెస్ట్ చేయడానికి కనీసం ప్రయత్నం చేయలేదని అప్పట్లో పెద్ద దుమారం నడిచింది. పోలీసుల తీరుపై తీవ్ర విమర్శలు రావడంతో తప్పని పరిస్థితుల్లో అనంతబాబును అరెస్ట్ చేశారన్న విమర్శలు వచ్చాయి.అనంతబాబు అరెస్టు సమయంలో పోలీసులు వ్యవహరించిన తీరు కాంట్రవర్సీ అయింది. నిందితుడిగా ఆరోపిస్తున్న వ్యక్తిని జిల్లా ఎస్పీ అనంతబాబు గారు అని సంబోధించడం హాట్ టాపిక్ అయింది. హత్య జరిగిన ఘటనా స్థలిలో సీసీ ఫుటేజీలను..నిందితుల కాల్ రికార్డులు సేకరించలేదని..గూగుల్ టేకవుట్ కోసం సకాలంలో ప్రయత్నించాల్సి ఉన్నా, కావాలని లేట్ చేశారని ఎన్నో అలిగేషన్స్ ఉన్నాయి. హత్య తర్వాత అనంతబాబు నుంచి పోలీసులు సీజ్ చేసిన ఫోన్‌ను ఇప్పటికీ ఓపెన్ చేయలేదని అంటున్నారు.పైగా అనంతబాబుకు నేర చరిత్ర లేదంటూ

చార్జిషీటులో మెన్షన్ చేసి..బెయిల్ రావడానికి మార్గం సుగమం చేశారన్న విమర్శలు వచ్చాయి. ఫైనల్‌గా ఇప్పుడు సుప్రీంకోర్టు ఆదేశాలతో కేసు దర్యాప్తు మరింత స్పీడప్ అయ్యే అవకాశం ఉంది. కోర్టు అనంతబాబు బెయిల్‌ను కంటిన్యూ చేయడంతో..ఏ-2గా ఉన్న ఆయన భార్య లక్ష్మీదుర్గను అరెస్ట్ చేసేందుకు పోలీసులు రెడీ అవుతున్నట్లు టాక్ నడుస్తోంది. ఇక అప్పటి పోలీస్ అధికారులపై వేటు వేస్తారన్న ప్రచారం కూడా ఊపందుకుంది. అనంతబాబు డ్రైవర్ హత్య కేసు ఇంకా ఎన్ని మలుపులు తీసుకుంటుందో.? ఏం జరగబోతుందో వేచి చూడాలి మరి.

# ఆ నాలుగు సీట్ల కోసం 40 మంది పోటీ

విజయవాడ, ఫిబ్రవరి 22,ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు అందరి దృష్టి రాజ్యసభ వైపు మళ్లింది. వచ్చే జూన్ నెలలో ఖాళీ కాబోతున్న నాలుగు స్థానాలు అటు ఢిల్లీలోనూ, ఇటు అమరావతిలోనూ వేడి పుట్టిస్తున్నాయి. రాష్ట్ర అసెంబ్లీలో కూటమికి ఉన్న తిరుగులేని బలంతో ఈ నాలుగు స్థానాలు ఏకగ్రీవం కావడం ఖాయం. అయితే, ఆ సీట్లు ఎవరికి దక్కుతాయి? అధినేతల మనసులో ఉన్న ఆ అదృష్టవంతులు ఎవరు? అన్నదే ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నకూటమిలోని మూడు పార్టీల మధ్య ఇప్పటికే ఒక అవగాహన కుదిరినట్లు తెలుస్తోంది. మొత్తం 4 స్థానాల్లో టీడీపీ 2, జనసేన 1, బీజేపీ 1 చొప్పున పంచుకోబోతున్నాయి. వైఎస్సార్సీపీకి చెందిన అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ్ నత్వానీ సీట్లు ఖాళీ అవుతుండడంతో ఆ స్థానాలను భర్తీ చేసేందుకు కసరత్తు వేగవంతమైంది.టీడీపీకి దక్కే రెండు స్థానాల్లో ఒకటి ప్రస్తుత సభ్యుడు సానా సతీష్ కు దాదాపు ఖాయమైనట్లే కనిపిస్తోంది. ఇక మిగిలిన ఒక్క సీటు కోసం అమరావతిలో భారీ ఎత్తున లాబీయింగ్ జరుగుతోంది. పార్టీ కోసం ఏళ్ల తరబడి పనిచేస్తున్న సీనియర్ నేత యనమల రామకృష్ణుడు, క్రమశిక్షణకు మారుపేరుగా ఉండే వర్ల రామయ్య ఈ రేసులో ముందున్నారు. పార్టీలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న టీడీ జనార్ధన్ పేరు కూడా పరిశీలనలో ఉంది. వీళ్లు కాకుండా పలువురు యువకులు కూడా రాజ్యసభ సీటు ఆశిస్తున్నారు. 2024 ఎన్నికల్లో సోషల్ మీడియా బాధ్యతలు చూసి, పార్టీ గెలుపుకు దోహదపడిన చింతకాయల విజయ్ కూడా సీటు ఆశిస్తున్నారు. ఇక లోకేశ్ స్నేహితుడు కిలారి రాజేష్ పేరు కూడా వినిపిస్తోంది. మరోవైపు పార్టీ అంతర్గత వ్యవహారాల్లో కీలకంగా ఉండే సురేశ్ కోనేరు పేరు కూడా అమరావతిలో వినిపిస్తోంది. అంతేకాక భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ కూడా సీటు ఆశిస్తున్నారు.ఇక జనసేన కోటాలో ఒక సీటు ఉండటంతో ఆశావహుల జాబితా చాంతడంత ఉంది. ఇటు పవన్, అటు చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడైన ప్రముఖ పారిశ్రామికవేత్త లింగమనేని రమేష్ పేరు దాదాపు ఖాయమైందనే ప్రచారం చాలారోజులుగా వినిపిస్తోంది. అయితే ఇప్పుడు పవన్ కల్యాణ్ ఆలోచన మారినట్లు సమాచారం. సినిమా ఇండస్ట్రీ నుంచి ఓ ప్రముఖుడిని రాజ్యసభకు పంపించే ఆలోచనలో పవన్ కల్యాణ్ ఉన్నట్టు సమాచారం. ఒకవేళ అది జరగకపోతే? పార్టీ గళాన్ని వినిపిస్తున్న వేములపాటి అజయ్ కుమార్ లేదా పార్టీ కోసం త్యాగాలు చేసిన ఇతర సీనియర్ నేతల పేర్లు కూడా పరిశీలించే అవకాశం ఉంది.ఇక బీజేపీ తన సీటును సామాజిక సమీకరణాలకు వేదికగా మార్చుకోబోతున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా ఎస్సీ వర్గీకరణ విషయంలో అండగా నిలిచిన మందకృష్ణ మాదిగ పేరు దాదాపు ఖరారైనట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఇప్పటికే అగ్రనాయకత్వం ఆయనతో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. మందకృష్ణకు టీడీపీ, జనసేన కూడా సంపూర్ణ మద్దతు తెలిపినట్లు సమాచారం.జూన్ లో పదవీకాలం ముగుస్తున్నప్పటికీ, ముందస్తుగానే అభ్యర్థులను ఖరారు చేసి వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లాలని కూటమి భావిస్తోంది. ఫిబ్రవరి ఆఖరులో లేదా మార్చి మొదటి వారంలో ఈ పేర్లపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. మొత్తానికి ఈ నాలుగు సీట్ల కేటాయింపు కూటమిలోని అంతర్గత సమీకరణాలను, భవిష్యత్తు రాజకీయాలను ప్రతిబింబించబోతోంది.

# ప్రతి 100 కిలోమీటర్ల పరిధిలో ట్రామా సెంటర్

విజయవాడ, ఫిబ్రవరి 22, సంకీర్ణ ప్రభుత్వానికి ప్రతి ప్రాణం విలువైనదేనని వైద్యారోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ అసెంబ్లీలో నొక్కిచెప్పారు. రాష్ట్ర ప్రజారోగ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి అనేక చర్యలను ప్రకటించారు. ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ.. ముఖ్యంగా 50 పడకల కంటే తక్కువ వైద్య సౌకర్యాలు ఉన్న నియోజకవర్గాలలో ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేయడానికి ప్రభుత్వం సమగ్ర విధానాన్ని రూపొందిస్తోందని అన్నారు.'మొదటి దశలో ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం పద్ధతిలో 61 నియోజకవర్గాలలో మల్టీ-స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేయాలని మేం నిర్ణయించాం. అవసరమైన చోట, క్రిటికల్ కేర్ బ్లాక్ యూనిట్లను కూడా ఏర్పాటు చేస్తున్నాం.' అని సత్యకుమార్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సెకండరీ ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేయడానికి దాదాపు 40 ప్రతిపాదనలు వచ్చాయని సభకు తెలియజేశారు. వీటిలో విజయవాడ శివార్లలోని గన్నవరం, నెల్లూరు జిల్లాలోని కొవ్వూరు, తూర్పు గోదావరి జిల్లాలోని కొవ్వూరు ఉన్నాయి. మంగళగిరి, పిఠాపురంలోని 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను 100 పడకలకు అప్‌గ్రేడ్ చేయడానికి, చింతూరులోని 50 పడకల ఆసుపత్రిని 100 పడకల సౌకర్యంగా విస్తరించడానికి ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్టుగా వెల్లడించారు.2014-19లో టీడీపీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం 81 ఆసుపత్రులలో పడకల సామర్థ్యాన్ని పెంచాలని నిర్ణయించినప్పటికీ, గత ప్రభుత్వం 2019-2024 మధ్య నిర్మాణ పనులను పూర్తి చేయలేదని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఆళ్లగడ్డలోని 30 పడకల ఆసుపత్రిని 50 పడకలకు అప్‌గ్రేడ్ చేయడంతో సహా పెండింగ్‌లో ఉన్న ఈ పనులను సంకీర్ణ ప్రభుత్వం ఇప్పుడు వేగవంతం చేసిందని ఆయన అన్నారు.నాబార్డ్ మద్దతుతో రూ.1,518.80 కోట్ల వ్యయంతో 188 ఏరియా ఆసుపత్రులు, సీహెచ్‌సిలలో నిర్మాణ పనులు జరుగుతున్నాయని సత్యకుమార్ తెలిపారు. ఇందులో రూ.111 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని, 60 ఆసుపత్రి భవనాలు ముగింపు దశకు చేరుకున్నాయని వెల్లడించారు.ప్రతి జిల్లాలో ఒకటి చొప్పున 24 క్రిటికల్ కేర్ బ్లాక్ భవనాలు రూ.600 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణంలో ఉన్నాయని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. వీటిలో 14 పూర్తి దశల్లో ఉన్నాయి. చిత్తూరు, అమలాపురం, అన్నమయ్య, పోలవరం జిల్లాల్లో అదనపు క్రిటికల్ కేర్ బ్లాక్‌ల కోసం రాష్ట్రం కేంద్ర అనుమతిని కోరింది. ప్రతి 100 కి.మీ. రహదారులకు ఒక ట్రామా కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలనే ఇటీవలి కేంద్ర బడ్జెట్ ప్రతిపాదనను సత్యకుమార్ యాదవ్ ప్రస్తావిస్తూ, ప్రమాద సంబంధిత మరణాలను నివారించడానికి తగిన ప్రదేశాలలో ట్రామా సెంటర్‌లను గుర్తించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.గుడివాడ నియోజకవర్గంలోని నందివాడ మండలంలోని రుద్రపాక గ్రామంలో కొత్త ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర భవనం నిర్మాణం జరుగుతోందని మంత్రి తెలియజేశారు. రూ.1.94 కోట్ల ప్రాజెక్టు వ్యయంతో, ఇప్పటివరకు రూ.54 లక్షల విలువైన పనులు పూర్తయ్యాయని అన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

విజయవాడ, ఫిబ్రవరి 23రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటలకు మొదటి సంవత్సరం విద్యార్థులకు పరీక్ష మొదలైంది. నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని ఇంటర్ బోర్డు ముందుగానే స్పష్టం చేయడంతో విద్యార్థులు గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. ఈ పరీక్షలు మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగుతాయి.ఈ ఏడాది ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 5,31,275 మంది, మంగళవారం నుంచి ప్రారంభమయ్యే రెండో సంవత్సరం పరీక్షలకు 5,26,264 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తంగా 10,57,899 మంది విద్యార్థుల కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,537 పరీక్ష కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడంతో పాటు 144 సెక్షన్ అమలు చేస్తున్నారు.ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ బోర్డు జవాబు పత్రాల్లో కొన్ని మార్పులు చేసింది. ఫస్టియర్ విద్యార్థులకు గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్ వంటి కొన్ని ప్రధాన సబ్జెక్టులకు 32 పేజీల బుక్లెట్ను అందిస్తున్నారు. మిగిలిన సబ్జెక్టులకు, సెకండియర్ విద్యార్థులకు 24 పేజీల బుక్లెట్ను ఇచ్చారు. అదనపు జవాబు పత్రాలు ఇవ్వరు. ఈ పరీక్షలు మార్చి 24వ తేదీ వరకు జరగనున్నాయి. మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్ల వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను కేంద్రాల్లోకి అనుమతించబోమని అధికారులు స్పష్టం చేశారు.

# ఏపీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్రికెట్ పోటీలు...

విజయవాడ, ఫిబ్రవరి 23,ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో నిత్యం బిజీగా ఉండే ప్రజాప్రతినిధులు ఇప్పుడు కాసేపు రాజకీయాలకు విరామం ఇచ్చి క్రీడా మైదానంలోకి అడుగుపెట్టబోతున్నారు. రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం మంగళవారం నుంచి మూడు రోజుల పాటు ప్రత్యేకంగా క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. ప్రతిరోజూ అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం, విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వేదికగా ఈ పోటీలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి అసెంబ్లీ శాసనసభా పక్ష కార్యాలయాల్లో ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది.సభ్యుల ఆసక్తిని బట్టి క్రికెట్, క్యారమ్స్, చెస్, టెన్నిస్ వంటి పలు రకాల క్రీడలను ఈ పోటీల జాబితాలో చేర్చారు. తమకు నచ్చిన ఆటలో పాల్గొనేందుకు సభ్యులకు వెసులుబాటు కల్పించడమే కాకుండా, పోటీల్లో పాల్గొనే వారందరికీ ప్రభుత్వం తరపున ఉచితంగా టీ-షర్టులు, ట్రాకర్లను అందజేయనున్నారు. చట్టసభల్లో ప్రజా సమస్యలపై వాదోపవాదాలు చేసుకునే నేతలు, ఇప్పుడు మైదానంలో క్రీడాస్ఫూర్తిని చాటుకునేందుకు సిద్ధమవుతుండటం ఆసక్తిని కలిగిస్తోంది.ముఖ్యంగా ఈ క్రీడల్లో 'క్రికెట్' ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. క్రికెట్ పోటీల కోసం ప్రస్తుతం రెండు జట్లను సిద్ధం చేయగా, ఒక జట్టుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సారథ్యం వహించనున్నారు. మరో జట్టుకు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కెప్టెన్గా వ్యవహరించనున్నారు. అయితే, క్రికెట్ ఆడేందుకు ఎక్కువ మంది సభ్యులు ఆసక్తి చూపిస్తే మాత్రం మూడో జట్టును కూడా రంగంలోకి దించే అవకాశం ఉంది. అలా మూడో జట్టు ఏర్పాటైతే, దానికి ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కెప్టెన్గా వ్యవహరించే అవకాశం ఉందని సమాచారం. రాజకీయ క్షేత్రంలో ప్రత్యర్థులను ఢీకొనే నేతలు, ఇప్పుడు మైదానంలో బ్యాట్, బాల్తో ఎలా అలరిస్తారో చూడాలని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# లడ్డూ కల్తీపై మండలిలో చర్చ

విజయవాడ, ఫిబ్రవరి 23,తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో జరిగిన అపచారానికి సంబంధించి కీలక వాస్తవాలను అసెంబ్లీ వేదికగా బహిర్గతం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. సోమవారం ప్రారంభమైన ఎనిమిదవ రోజు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో కలియుగ దైవానికి జరిగిన మహాపచారంపై పూర్తి వివరాలను మంగళవారం సభ ముందు ఉంచుతామని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో దోషులెవరో, కల్తీ నెయ్యి వినియోగం వెనుక ఉన్న వాస్తవాలేమిటో ఆధారాలతో బయటపెడతామని ఆయన పేర్కొన్నారు.అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా తప్పించుకుంటున్న వైసీపీ ఎమ్మెల్యేల తీరుపై మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చట్టసభకు రావడం, "అసెంబ్లీకి రమ్మని ఎవరూ బొట్టుపెట్టి పిలవరు" అంటూ వైసీపీ నేతలకు చురకలంటించిన ఆయన... సభను బహిష్కరించడం ద్వారా ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు.

# హిందూ ఆలయాల ధ్వంసంపై సమగ్ర దర్యాప్తు చేయాలి--

**నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మదు--**



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 23:--రాష్ట్రంలో గత ప్రభుత్వ కాలంలో హిందూ సంస్కృతి మూలాలను ధ్వంసం చేసే కుట్ర జరిగిందని ఆరోపిస్తూ, 2019 నుంచి 2024 వరకు జరిగిన ఘటనలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని కోరుతూ నంద్యాల జిల్లా బీజేపీ నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మదు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై తమ డిమాండ్లను వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జనతా వారధి కార్యక్రమంలో భాగంగా ప్రజలతో నిర్వహిస్తున్న పర్యటనలలో హిందూ సమాజానికి జరిగిన అన్యాయాలపై విస్తృత స్థాయిలో ఆందోళన వ్యక్తమవుతోందన్నారు. శ్రీవారి లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగం జరిగిందన్న ఆరోపణలు, శాసనమండలిలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటానికి అవమానం జరిగిందన్న అంశాలు ప్రజల్లో తీవ్ర మనోవేదన కలిగించాయని పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో హిందూ ఆలయాలు, దేవతా విగ్రహాలు, రథాల ధ్వంసం జరిగిన ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా నమోదయ్యాయని, ఈ సంఘటనలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హిందూ విశ్వాసాలను దెబ్బతీసే చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల ద్వారా ప్రజల విజ్ఞాపనలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. హిందూ సంస్కృతి పరిరక్షణ కోసం నిరంతర పోరాటం కొనసాగిస్తామని జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మదు స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు త్రిచక్ర సైకిళ్లు పంపిణీ--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 23-నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం డేనియల్ పురం గేట్ సమీపంలోని జి.పి. వెంకటస్వామి హిందుస్థాన్ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ వద్ద ఐదుగురు దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లు పంపిణీ చేశారు. సుమారు రూ.40 వేల విలువైన ఈ సైకిళ్లను పెట్రోల్ బంక్ యజమాని గుత్తి శ్రీహరి సౌజన్యంతో అందించారు. ఈ సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ, అధ్యక్షుడు ఎం.పీ.వి. రమణయ్యలు దాత శ్రీహరిని శాలువాతో సత్కరించారు. దివ్యాంగుల సంక్షేమానికి సహకారం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా సహాయం అందిస్తానని శ్రీహరి పేర్కొన్నారు. కార్యక్రమంలో మోహన్, రామయ్య, ఆలా మధు, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై అప్రమత్తంగా ఉండాలి--

**జిల్లా కలెక్టర్ జి రాజకుమారి గణియా--**

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 23:ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆమె సమీక్ష నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలు ప్రభుత్వంపై నమ్మకంతో అర్జీలు ఇస్తారని, వాటి పరిష్కారంలో నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు. 53 దరఖాస్తులు ఇంకా ఓపెన్ కాలేదని, వెంటనే పరిశీలించాలని ఆదేశించారు. అసంతృప్తితో 283 అర్జీలు రీఓపెన్ అయినట్లు పేర్కొంటూ, వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. 2,455 అర్జీలు పరిష్కార దశలో ఉన్నాయని, గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 311 అర్జీలు స్వీకరించగా, అన్ని సంబంధిత శాఖలకు ఎండార్స్ చేశారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 176 భూ సంబంధిత అర్జీలు స్వీకరించబడినట్లు కలెక్టర్ తెలిపారు. అడంగల్ సవరణలు, అసైన్డ్ భూములు, సర్వే, ఆర్ఓఆర్, 22-ఎ, దేవాదాయ, వక్ఫ్ భూములు తదితర అంశాలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చినట్లు వివరించారు. గ్రామస్థాయిలోనే సమస్యలను వేగంగా పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు.



# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన 122 ఫిర్యాదులనువిచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం..

విభారే న్యూస్ ఫిబ్రవరి 23 కర్నూలు జిల్లా ప్రతినిధి..కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 122 ఫిర్యాదులు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన



జిల్లా ఎస్పీ.కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 122 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని 1)కర్నూలు,వి ఆర్ కాలనీ కి చెందిన మద్దూరి రవితేజ గిఫ్ట్ షాపు నడుపుతూ తన పిల్లలకు బాగా లేదని హాస్పిటల్ లో అత్యవసర ఖర్చులు ఉన్నాయని అబద్ధాలు చెబుతూ, ఫైనాన్స్ పేరుతో మహిళల నుండి లక్షలలో డబ్బులు తీసుకొని నమ్మించి,శ్రీరామ్ ఫైనాన్స్ లో ష్యూరిటి తీసుకొని మోసగించాడని, బాధితులకు లీగల్ నోటీసులు వచ్చాయని, పరారీలో ఉన్నాడని కర్నూలు వెంకటరమణ కాలనీ కి చెందిన మహిళలు ఫిర్యాదు చేశారు. 2)గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో స్టాఫ్ నర్స్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి పేరుమాళ్ళ శ్రీనివాసులు రూ. 2 లక్షల 80 వేలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు,విష్ణు టౌన్ షిప్ కు చెందిన శాంతకుమారి ఫిర్యాదు చేశారు. 3)ఎలక్ట్రిసిటి డిపార్ట్ మెంట్ లో బిల్ కలెక్టర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి భాను ప్రతాప్ రెడ్డి రూ.3 లక్షల 50 వేలు తీసుకొని మోసం చేశాడని చర్యలు తీసుకోవాలని నన్నూరు రాగమయూరి కి చెందిన ప్రసన్న కుమార్ రెడ్డి ఫిర్యాదు చేశారు. 4)ఎమ్మిగనూరు బంగారు షాపులో కుదువ పెట్టిన వెండి ని ఇవ్వడం లేదని వారి పై చర్యలు తీసుకోవాలని పత్తికొండ పట్టణం కు చెందిన షేక్షావలి ఫిర్యాదు చేశారు. 5)రెవిన్యూ డిపార్ట్ మెంట్ లో క్లర్క్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి దీప్తి కిరణ్ రూ. 3 లక్షలు తీసుకొని మోసం చేశాడని చర్యలు తీసుకోవాలని న్యాయం చేయాలని కర్నూలు, బి.క్యాంపు కు చెందిన హైమావతి ఫిర్యాదు చేశారు. 6)కోడుమూరులో మా ఇంటి ముందు ఉన్న రస్తాను ఆక్రమించి రాక పోకలకు అడ్డంగా నిర్మాణాలు చేసి ఇబ్బందులు కలిగిస్తున్నారని వారి పై చర్యలు తీసుకోవాలని కోడుమూరు రాజ వీధి కి చెందిన లావణ్య ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి,బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా,సిఐలు రామక్రిష్ణ,విజయలక్ష్మి, మస్తాన్ వలి లు పాల్గొన్నారు.

## పోలీస్ ప్రజా వేదికకు విశేష స్పందన--


విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 23-నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ 88 ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి సమస్యలను వివరంగా




తెలుసుకున్నారు. చట్టపరమైన అంశాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి నిర్ణీత గడువులో పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. ఫిర్యాదులలో ముఖ్యమైనవి:నందమూరి నగర్‌లో ప్రభుత్వ మంజూరు స్థలాన్ని అక్రమంగా ఆక్రమించుకున్నారని ఒక మహిళ ఫిర్యాదు చేయగా, 9 పొట్టేళ్లు తీసుకుని డబ్బులు ఇవ్వకుండా బెదిరిస్తున్నారని మరో వ్యక్తి ఫిర్యాదు చేశారు. శెట్టివీడు గ్రామంలో పొలానికి వెళ్లే దారిని అడ్డుకుంటున్నారని ఒక రైతు విన్నవించగా, ఆళ్లగడ్డలో ఇంటిని ఆక్రమించేందుకు బెదిరింపులు వస్తున్నాయని మరో వ్యక్తి ఫిర్యాదు చేశారు. సంబంధిత కేసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు.


## రజకుల సంక్షేమానికి బిజెపి భరోసా--

**బిజేపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మదు--**



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 23:రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా ఓబీసీ అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ ఆధ్వర్యంలో సంత్ గాడ్జ్ బాబా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నంద్యాల బిజెపి జిల్లా అధ్యక్షుడు అభిరుచి మదు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అభిరుచి మదు మాట్లాడుతూ రజకుల సంక్షేమం కోసం బిజెపి పార్టీ కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతే బిజెపి లక్ష్యమని, రజకుల అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ద్వారా అండగా నిలుస్తున్నామని పేర్కొన్నారు. రజకుల సామాజిక, ఆర్థిక, విద్యా పరమైన పురోగతికి కేంద్ర, రాష్ట్ర స్థాయిలో బిజెపి ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలను వివరించారు. రజకుల హక్కుల పరిరక్షణకు, వారి స్వాభిమానానికి బిజెపి ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని అభిరుచి మదు స్పష్టం చేశారు. సంత్ గాడ్జ్ బాబా సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లా ఓబీసీ అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ సంత్ గాడ్జ్ బాబా సామాజిక సమానత్వానికి ప్రతీక అని కొనియాడారు. ఆయన బోధనలు నేటి సమాజానికి మార్గదర్శకమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి నాయకులు, రజక సంఘం ప్రతినిధులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్వరగా భారత్‌కు రండి.. ఇరాన్‌లో ఉన్న భారతీయులకు కేంద్ర సూచన



న్యూఢిల్లీ: ఇరాన్‌లో ఉన్న భారతీయులకు కేంద్రం ప్రభుత్వం సూచనలు జారీ చేసింది. విద్యార్థులు, యాత్రికులు, వ్యాపారవేత్తలు, పర్యాటకులను వీలైనంత త్వరగా ఇరాన్ నుంచి భారత్‌కు రావాలని పేర్కొంది. అందుబాటులో ఉన్న ప్రయాణ మార్గాల ద్వారా త్వరగా రావాలని తెలిపింది. పాస్‌పోర్టులు, ఐడి కార్డులు తమ వద్ద సిద్ధంగా ఉంచుకోవాలని సూచించింది. ఇమిగ్రేషన్ పత్రాలను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచుకోవానలి తెలిపింది. ఇరాన్‌లో నిరసనలు జరిగే ప్రాంతాలకు దూరంగా ఉండాలని పేర్కొంది. ఇరాన్‌లోని భారత ఎంబసీతో సంప్రదింపులు జరపాలని సూచించింది.

## జనగణన శిక్షణకు హాజరు తప్పనిసరి--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 23:-జిల్లాలో జరగనున్న జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ నెల 24, 25, 26 తేదీలలో జిల్లా స్థాయి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె సమీక్షించారు. అయ్యలూరు మెట్టలోని ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉదయం 9 గంటల నుంచి శిక్షణ జరుగుతుందని, సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు. ఎటువంటి సెలవులు, మినహాయింపులు ఉండవని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులతో కలిపి మొత్తం 164 మందికి మూడు బ్యాచ్‌లుగా ఆన్‌లైన్ మరియు ప్రాక్టికల్ విధానంలో శిక్షణ అందించనున్నారు. సీఎంఎంఎస్ యాప్ వినియోగం, బ్లాక్ విభజన, డేటా నమోదు వంటి అంశాలపై రాష్ట్ర స్థాయి బృందం శిక్షణ ఇస్తుందని కలెక్టర్ తెలిపారు. జాతీయ ప్రాధాన్యత కలిగిన జనగణన విజయవంతం కావాలంటే అధికారులు బాధ్యతగా పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## ఇంటర్ పరీక్షలకు కట్టుదిట్టమైన బందోబస్తు--




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 23-నంద్యాల జిల్లాలో సోమవారం నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఆదేశాల మేరకు అన్ని పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అన్ని కేంద్రాల వద్ద 144వ అధికరణం అమలు చేస్తూ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. విద్యార్థులు సెల్ ఫోన్లు, స్మార్ట్ గడియారాలు తదితర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకుండా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. నంద్యాల ఉపవిభాగ అదనపు పోలీసు అధికారి ఎం. జావళి పరీక్షా కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు. అక్రమ చర్యలకు తావులేకుండా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ దుకాణాలను మూసివేసి, డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేశారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సాగేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## మార్కెట్ ప్రసాద్ కు ఘన సత్కారం--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 23:--శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం, శ్రీకాళహస్తిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా పూర్తయిన సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి సహకరించిన మార్కెట్ ప్రసాద్ ను దేవస్థానం ఘనంగా సత్కరించింది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల



పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమానికి అవసరమైన కూరగాయలను సమకూర్చి భక్తులకు సేవలందించడంలో మార్కెట్ ప్రసాద్ విశేష పాత్ర పోషించారు. వేలాది మంది భక్తులకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమం విజయవంతం కావడంలో ఆయన చేసిన సేవలను దేవస్థానం అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి బాపిరెడ్డి రెడ్డి స్వామి వారి శేష వస్త్రంతో పాటు మెమోంటో అందజేసి మార్కెట్ ప్రసాద్ ను ఘనంగా సత్కరించారు. సేవా భావంతో ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమానికి చేయూతనిచ్చినందుకు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, అన్నదానం సూపరెండెంట్ టి లావణ్య, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమం భక్తులకు సౌకర్యవంతంగా, విజయవంతంగా నిర్వహించబడిందని దేవస్థానం అధికారులు తెలిపారు. సేవా కార్యక్రమాలకు మార్కెట్ ప్రసాద్ వంటి దాతలు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

రాయచోటి, ఫిబ్రవరి 23:రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు మౌర్యా రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నియోజకవర్గంలోని చురుగ్గా సాగుతున్న పలు దేవాలయాల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మౌర్య రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గం లోని అన్ని మండలాలలో పలు ఆలయాలను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి చొరవ తీసుకొని ప్రభుత్వము అటు శ్రీవాణి ట్రస్టు ద్వారా ఆలయాల నిర్మాణానికి నిధులను మంజూరు చేయించడం జరిగిందన్నారు. అంతేకాకుండా మంత్రి రాంప్రసాద్ రెడ్డి తన సొంత ఖర్చులతో పలు ఆలయాలకు విగ్రహాలను ఉత్సవమూర్తులను అందజేసి తెలిపారు .ముఖ్యంగా కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి దేవాలయాల అభివృద్ధికి విలువగా నిధులు మంజూరు చేయడం జరుగుతుందని పనులు పూర్తయిన వెంటనే బిల్లులను కాంట్రాక్టర్లకు అందజేస్తున్నట్లు వివరించారు .చిన్నమండెం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ ఆంజనేయస్వామి ఆలయం నందు నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు టీడీపీ యువ నాయకుడు మిన్నం రెడ్డి.మౌర్యా రెడ్డి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**